క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక

వీణవంక: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు వొల్లాల శ్రీకాంత్ బీఆర్‌ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లో రాష్ట్ర నాయకుడు పరిపాటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సమక్షంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు చారి, పుల్లూరి రమేశ్, భరత్, రాపర్తి శ్రీనివాస్, అక్షయ్, వినయ్ తదితరులు ఉన్నారు.

రేపు మండల సభ

ఇల్లందకుంట: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 27న ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేశ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నామని ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

బీరప్ప పూజారులకు పెన్షన్ ఇవ్వాలి

సైదాపూర్: బీరప్పస్వామి పూజారులకు కళాకారుల పెన్షన్ మంజూరు చేయాలని బీరప్పస్వామి పూజారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు అమరగొండ మల్లేశం, అమరగొండ రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. వేసవిలో కురుమ కులస్తులు బీరప్ప కల్యాణోత్సవం నిర్వహించినప్పుడే పూజారులకు కట్నాలు ఇస్తారని, తర్వాత పని లేకుండా కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.

వరిపంట పరిశీలన



వరిపంటను పరిశీలిస్తున్న రైతులు

రామడుగు: మండలంలోని పందికుంటపల్లి, కుర్మపల్లి గ్రామాల్లో ఎఫ్‌ఎంసీ కంపెనీ అధికారులు శనివారం వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ ఏరియా మేనేజర్ మణిచందర్ వరిలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గూర్చి రైతులకు వివరించారు. కార్యక్రమంలో కంపెనీ అధికారులు రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, నరేష్, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టర్‌కు సన్మానం

చొప్పదండి : జాతీయస్థాయిలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన చిప్పకుర్తికి చెందిన పులి ఆంజనేయుల గౌడ్‌ను పట్టణంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో పాల్గొని పతకం సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముద్దం తిరుపతి గౌడ్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, గుర్రం రమేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ కూలీలకు డబ్బులు చెల్లించాలి



కూలీలతో మాట్లాడుతున్న రాజమల్లయ్య

రామడుగు: ఉపాధి కూలీలకు మూడు నెలల డబ్బులు వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్య కోరారు. మండలంలోని వెదిర గ్రామంలో శనివారం ఉపాధి పనులను సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి ఇబ్బందులను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ చూపడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

గొర్రెలకు నట్టల నివారణ మందు

శంకరపట్నం: మండలంలోని కరీంపేట గ్రామంలో శనివారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేశామని పశువైద్యాధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. పాడి పశువుల యజమానులు జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలని సూచించారు.

వ్యర్థాలు తరలించేదెలా..?

- కుప్పలు కుప్పలుగా పేరుకుపోతున్న వైనం
- అదనపు వాహనాలు లేక అవస్థలు
- బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేయడం నిషేధం
- హెచ్చరిస్తున్న మున్సిపల్ అధికారులు

వివరాలు

పట్టణ జనాభా	20,000
మున్సిపల్ వార్డులు	14
చెత్త తరలింపు వాహనాలు	2 ట్రాక్టర్లు, 2 ట్రాలీ ఆటోలు
పారిశుధ్య కార్మికులు	30 మంది (సుమారు)



ఎస్సారెస్పీ కాలువ పక్కన పారేసిన వ్యర్థాలు

చొప్పదండి : పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్న అధికారులు.. వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో ఇప్పుడు వ్యర్థాల తరలింపు చర్చనీయాంశమైంది. పట్టణంలో జనాభా రోజురోజుకూ పెరుగుతుండటంతో వ్యర్థాల ఉత్పత్తి కూడా పెరుగుతోంది. పట్టణ శివారులోని మల్లన్నపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుకు చెత్తను తరలిస్తున్నా పలు వీధుల్లో ఎస్సారెస్పీ కాలువ పక్కన కుప్పలుగా పేరుకుపోతోంది.

పెరిగిన వ్యర్థ పదార్థాలు

పట్టణంలోని రోడ్ల వెంబడి వాణిజ్య సముదాయాలు పెరగడంతో వ్యర్థపదార్థాల ఉత్పత్తి కూడా పెరుగుతోంది. పట్టణంలో మటన్, చికెన్ సెంటర్లతోపాటు చేపల విక్రయం పెరగడంతో వాటి వ్యర్థాల తరలింపు ఇబ్బందిగా మారింది. దీంతో రోడ్ల వెంబడి కుప్పలు కుప్పలుగా పేరుకుపోతోంది. మార్కెట్ యార్డు ఆవరణలో రెండెకరాల్లో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు నిర్మిస్తున్నా పూర్తి కాకపోవడంతో దుకాణాలు, రోడ్ల పక్కనే వ్యర్థాలను పడేస్తున్నారు.

నాలుగు వాహనాల్లో చెత్త తరలింపు..

చొప్పదండి పట్టణం నుంచి నాలుగు వాహనాల్లో చెత్తను తరలిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నా ప్రజల నుంచి స్పందన లేదని సిబ్బంది వాపోతున్నారు. పట్టణంలోని 14 వార్డుల్లో చెత్త తరలించేందుకు నాలుగు వాహనాలు మాత్రమే వినియోగిస్తున్నారు. వీధుల్లోకి రోజూ చెత్త తరలించేందుకు వాహనాలు రాకపోవడంతో వ్యర్థాల తరలింపుకు ఆటంకంగా మారింది.

> **చర్యలు తీసుకుంటాం**
>
> రోడ్లపై వ్యర్థాలను పడేసే వారిపై చర్యలు తీసుకుంటాం. మున్సిపాలిటీ వాహనాల్లో మాత్రమే చెత్తా, వ్యర్థాలను వేయాలి. ఇప్పటికే దుకాణ యజమానులకు అవగాహన కల్పించాం. రోడ్లపై చెత్త వేసే షాపుల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు జరిమానా విధిస్తాం.
>
> – శాంతికుమార్, మున్సిపల్ కమిషనర్, చొప్పదండి

విద్యార్థులు పరీక్షల భయం వీడాలి



ప్రదర్శనలను పరిశీలిస్తున్న డీఈవో జనార్దన్‌రావు

హుజూరాబాద్: విద్యార్థులు పరీక్షలపై భయం వీడాలని డీఈవో జనార్దన్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్నందున ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పాఠ్యాంశాల్లోని సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. స్టడీ అవర్స్‌లో నిర్వహించే పరీక్షలతో విద్యార్థులలో మానసిక ధైర్యం పెంపొందుతుందని, వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంఈవో వెంకటనరసింహారెడ్డి, హెచ్ఎం పూరుగొండ సత్య ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

పట్టణంలోని టెట్రా మోడల్ స్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శనను డీఈవో, ఏసీపీ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు టెక్నాలజీని వినియోగించుకుంటూ విద్యారంగంలో వృద్ధిని సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి, పనితీరును తెలుసుకుని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, డైరెక్టర్లు రమణారెడ్డి, సంజీవరెడ్డి, సంతోష్‌రావు, సత్యనారాయణ, సంపత్ రెడ్డి,రాజిరెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని డీఈవో అన్నారు. పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా తయారు చేసిన కరదీపికలను అందజేశారు. అనంతరం ప్రత్యేక తరగతుల నిర్వహణ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్, బోధన, పాఠశాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో విడపు శ్రీనివాస్, హెచ్ఎం ఆకుల సదానందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లెదర్‌పార్క్ నిర్మాణంపై నిర్లక్ష్యం తగదు

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ శివారు ప్రభుత్వ భూమిలో లెదర్‌పార్క్ నిర్మాణంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదని యువజన కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు నాగిశేఖర్ విమర్శించారు. శనివారం డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. మాజీ ఎంపీ పొన్నం గతంలో కేంద్ర మంత్రికి లెటర్ రాయడంతో స్థల సేకరణ చేశారని, ఆ తర్వాత మాజీ, ప్రస్తుత ఎంపీలు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, బండి సంజయ్ లెదర్ పార్క్ నిర్మాణం పట్టించుకోలేదని, ఇప్పటికైనా అధికారంలోని పార్టీల నేతలు చొరువ తీసుకొని నిర్మాణం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు తిరుపతిగౌడ్, రమేశ్‌గౌడ్, రాజిరెడ్డి, పిడిశెట్టి కొమురయ్య, అనిల్, చందు, సునీల్, రాములు, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న డీసీపీ శ్రీనివాస్

హుజూరాబాద్: విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని లా అండ్ ఆర్డర్ డీసీపీ శ్రీనివాస్ సూచించారు. శనివారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో జమ్మికుంట, హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల హెచ్‌ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చాలెంజ్–2023 కార్యక్రమం మార్చి 3న జరగనున్న నేపథ్యంలో విద్యార్థులకు మొబలైజేషన్ ద్వారా జూమ్ మీటింగ్‌ను వేదికగా చేసుకొని సైబర్ క్రైమ్స్, యాంటీ డ్రగ్స్, షీ టీం సేవలు వివరిస్తామని తెలిపారు. కార్యక్రమాన్ని కళాశాలల హెచ్‌ఎంలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐలు రమేష్, జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు ఆందోళనకు గురికావొద్దు



మాట్లాడుతున్న ఏసీపీ కరుణాకర్‌రావు

గంగాధర: విద్యార్థినులు ప్రతి విషయానికి ఆందోళనకు గురికావొద్దని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు సూచించారు. శనివారం మండలంలోని మధురానగర్ చౌరస్తాలోని మహాత్మజ్యోతిబా పూలే గురుకుల బాలికల విద్యాలయంలో చట్టాలు, సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థినులు ఏవైనా సమస్యలు ఉంటే టీచర్ల దృష్టికి తీసుకురావాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చొప్పదండి సీఐ రవీందర్, ఎస్సై రాజు, టీచర్లు పాల్గొన్నారు.

తప్పుడు కేసులు ఎత్తివేయాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చొప్పదండి: వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై పెట్టిన అక్రమ కేసులను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయాలని కోరుతూ వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ సత్యరాజ్‌వర్మ ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్ అంబటి రజితకు వినతి పత్రం అందించారు. మహబూబాబాద్‌లో బీఆర్‌ఎస్ దౌర్జన్యాన్ని ప్రశ్నించిన షర్మిలారెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం తగదని, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అనుచరులతో తప్పుడు కేసులు నమోదు చేయించడం దారుణమన్నారు. తక్షణం కేసులు తొలగించాలని తహసీల్దార్ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నామని చెప్పారు. వెంట వెంకటేష్, తడగొండ వెంకటి, సురేశ్, బాబు, తదితరులున్నారు.

బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్

మానకొండూర్‌రూరల్ : రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని లింగాపూర్‌లో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీజేపీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణాచారి, చిరంజీవి, శ్రీనివాస్, ప్రభాకర్, ప్రదీప్, శ్రీహరి, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని మోతె, గోలి రామయ్యపల్లి, కోరటపల్లి గ్రామాల్లో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహించారు. మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడి చైతన్య, నాయకులు దుర్శెట్టి రమేశ్, ఊకంటి మహేందర్ రెడ్డి, సుధాగోని మహేందర్, శ్రీనివాస్, తిరుపతి, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు పేర్కొన్నారు. మెట్‌పల్లిలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రధానిపై సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు సరికాదని, కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. మండల అధ్యక్షుడు అనిల్, కొమురయ్య, వెంకట్‌రెడ్డి, సమ్మిరెడ్డి. శ్రీకాంత్, నరేందర్, సారయ్య, సాగర్, రాజిరెడ్డి, శ్రీనివాస్, సంపత్, మహేందర్ రెడ్డి , శివారెడ్డి, రవి, శంకర్, మహిళలు పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణంలోని విజయనగర శక్తి కేంద్రం ఆధ్వర్యంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. బత్తుల లక్ష్మీ నారాయణ, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, చేపూరి సత్యనారాయణ, బత్తిని ప్రకాంత్, గుండేటి వెంకటరమణ, చిల్ల శ్రవణ్ పాల్గొన్నారు.

సిగ్నల్స్ అండ్ సిస్టమ్స్‌పై గెస్ట్ లెక్చర్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్ శ్రీధర్

మానకొండూర్: తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సిగ్నల్స్ అండ్ సిస్టమ్స్ అంశంపై ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వి. శ్రీధర్ శనివారం గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. సిస్టం డిజైన్, సిగ్నల్స్ వర్గీకరణ ప్రాసెసింగ్ మొదలగు అంశాలను వివరిస్తూ నిజజీవితంలో ఎలా ఉపయోగపడతాయి, ఉద్యోగ అవకాశాలను వివరించారు. కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు మాట్లాడుతూ... విద్యార్థులు కళాశాలలో బోధించే అంశాలను అవపోసన పట్టి టాలెంటుకు పదును పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ హెచ్‌వోడీ డాక్టర్ ఉమాపతి, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డిని కలిసిన ఎంపీటీసీ సభ్యులు



హుజూరాబాద్‌రూరల్: హుజూరాబాద్ ఎంపీపీ ఇరుమల్ల రాణిపై అవిశ్వాస తీర్మానం పెట్టిన ఎంపీటీసీ సభ్యులు శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు తమ సమస్యలను ఆయనకు తెలియజేశారు. అవిశ్వాస తీర్మానం అనంతరం ఎంపీటీసీ సభ్యులు కౌశిక్‌రెడ్డిని కలవడంతో చర్చనీయాంశంగా మారింది.

నేత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వావిలాల శంకరయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆధార్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ శనివారం రూ.5 వేలు ఆర్థికసాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు అండగా ఉండేందుకే ప్రభుత్వం పింఛన్ మంజూరు చేస్తుందన్నారు. నాయకులు ఈశ్వరయ్య, లావణ్య చక్రపాణి, గణేశ్, నారాయణ, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

వెంకటాయిపల్లిలో..

గంగాధర : మండలంలోని వెంకటాయిపల్లి గ్రామ పంచాయితీలో సఫాయిగా పనిచేస్తున్న పుండేటి భూమయ్య మృతిచెందగా బాధిత కుటంబానికి ప్రభుత్వం అందించే రూ.5 వేలతో పాటు పాలకవర్గం తరపున రూ.5వేలను శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ మేఘరాజు, ఉపసర్పంచ్ శ్రీధర్, వార్డుసభ్యులు రాజగోపాల్‌రెడ్డి, జమున, రఘునందన్‌రెడ్డి, కార్యదర్శి రవీందర్ ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న డాక్టర్ బియాబని, వైద్య సిబ్బంది

మానకొండూర్‌రూరల్: మండలంలోని ఊటూర్‌లో శనివారం పద్మపాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో సర్పంచ్ సుదర్శన్, డాక్టర్ బియాబని, వైద్య సిబ్బంది, సంస్థ కోఆర్డినేటర్, ఉన్నారు.

తల్లిదండ్రులు పిల్లలను నిత్యం గమనించాలి



మాట్లాడుతున్న ఎంఎస్‌కే జిల్లా వెల్ఫేర్ కో ఆర్డినేటర్ శైలజ

చిగురుమామిడి: తల్లిదండ్రులు పిల్లల దైనందిన కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావని ఎంఎస్‌కే జిల్లా వెల్ఫేర్ కో ఆర్డినేటర్ చిట్టంపల్లి శైలజ అన్నారు. శనివారం మండలంలోని చిన్నముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో వేర్వేరుగా అవగాహన సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తే భవిష్యత్‌లో సమస్యలు తలెత్తే అవకాశం ఉండదని, పిల్లలు మంచి వారితో స్నేహం చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అరుణ్‌కుమార్, ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాయన్నకు నివాళి



సాయన్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

మానకొండూర్: తిమ్మాపూర్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మాతంగి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మామిడి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న సంతాప సభ శనివారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయన్న సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆంజనేయులు, రాములు, అంజి, సర్పంచ్‌లు మేడి అంజయ్య, మీసాల అంజయ్య, శంకర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సంపత్‌రెడ్డి, దావు సంపత్ రెడ్డి, కమలాకర్, నర్సయ్య, మొండయ్య, బాబు, శంకర్, కష్ణ, దుర్గాప్రసాద్, ప్రసాద్, చిరంజీవి, శ్రీధర్, సాయికష్ణ, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలు ఆర్థిక పురోగతికి మార్గదర్శకం



మాట్లాడుతున్న సైదాపూర్ మహిళా పొదుపు సంఘం అధ్యక్షురాలు శారద

చిగురుమామిడి: గ్రామాల్లోని మహిళలు పొదుపు సంఘం బలోపేతానికి కృషి చేయాలని సైదాపూర్ మహిళా పొదుపు సంఘం అధ్యక్షురాలు శారద కోరారు. శనివారం మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో 22వ మహిళా పొదుపు సంఘం వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శారద మాట్లాడుతూ ఆర్థిక పురోగతికి మార్గదర్శకంగా పొదుపు సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. బొమ్మనపల్లి మహిళా పొదుపు సంఘం 2000 సంవత్సరంలో 50 మందితో ప్రారంభమై ప్రస్తుతం 569 మందితో రూ.51.27 లక్షలతో లాభాల బాటలో పయనిస్తుందని, చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. సమావేశంలో ఆకునూరు అధ్యక్షురాలు అనిత, పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం మేరకు నన్నే సరోజన ను అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామికి వెండి బహూకరణ



ఆలయ కమిటీ సభ్యులకు కేజీ వెండి బహూకరిస్తున్న బంధువులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంట గ్రామంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామికి జార్ఖండ్ రాష్ట్రం పలామ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గ్రామానికే చెందిన దొడ్డె ఆంజనేయులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శనివారం కేజీ వెండి గొప్ప అరుణ, శంకర్ ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కిరీటం తయారు చేయించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజేందర్, భాస్కర్, తిరుపతి, సురేష్, శ్రీకాంత్, దినేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు

చిగురుమామిడి: చిగురుమామిడి శివారులోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి వైభవంగా పంచామృత అభిషేకాదికార్యక్రమాలు నిర్వహించారు. శనివారం షష్ఠి తిథిని పురస్కరించుకుని శ్రీ పూజ్య గురు హంవేశ్ స్వామీజీ చేతలు మీదుగా పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వరంగల్, కరీంనగర్, జనగాం, జమ్మికుంట, సిద్దిపేట్, కోహెడ, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, హుస్నాబాద్‌తో పాటు పలు పట్టణాల నుంచి భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు బద్దిపడగ రాజిరెడ్డి, కన్నోజు రామకృష్ణ, ఆలయ ధర్మకర్తలు కొలుగూరి మోహన్‌రెడ్డి, తేరాల సత్యనారాయణ, భూపతి నర్సింహారెడ్డి, అమర్, సురేశ్, చంద్రమౌళి, సంతోష్, శ్రీనివాస్, స్వామి, గణేశ్, వేణు పలువురు పాల్గొన్నారు.